ప్రతిపక్షం

www.prathipaksham.in

శనివారం 21.02.2026 | Published From Hyderabad | సంపుటి: 18 సంచిక: 332 పేజీలు:12 | ₹5

@prathipaksham | prathipaksham tv telugu



మహిళల ఆసియా కప్ ఫైనల్లో ఇండియా 12



> జీపీయూ చిప్ తయారీ, గ్రీన్ ఎనర్జీ, డేటా స్టోరేజీ, కోర్ ల్యాంగ్వేజెస్ ఆధారిత సేవల వరకు ఏఐ చైన్ మొత్తం మీద భారతదేశం నాయకత్వం వహించాల్సిన అవసరం ఉంది. కేంద్ర, రాష్ట్రాల్లో ఏఐ అభివృద్ధిని పర్యవేక్షించేందుకు వార్‌రూంను ఏర్పాటు చేయాలి. ఏఐ వార్ రూం ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్ అనువైన ప్రదేశం. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఏఐ రంగంలో అగ్రగామిగా ఉండేందుకు జీపీయూ, చిప్స్‌ల తయారీ యూనిట్లను ఏర్పాటు చేయాలి. జీఎస్టీ కౌన్సిల్ తరహాలో ఏఐ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలి.
>
> - రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

హైదరాబాద్‌లో ఏఐ స్టార్టప్ విలేజ్

ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం

- నిరంతర పర్యవేక్షణకు జాతీయ స్థాయి ఏఐ వార్ రూం అవసరం
- కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో ఏర్పాటు
- జీఎస్టీ కౌన్సిల్ తరహాలో
- ఏఐ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలి
- ఏఐ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి
- ఏఐ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి
- ఏఐ రంగంలో అపార అవకాశాలు ఉన్నాయి
- హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టండి
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ -2026లో సీఎం రేవంత్‌రెడ్డి

ప్రతిపక్షం నేషనల్ బ్యూరో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : కృత్రిమ మేధస్సు యావత్ ప్రపంచాన్ని తీవ్ర ప్రభావం చేస్తున్న నేపథ్యంలో జాతీయ స్థాయిలో జీఎస్టీ కౌన్సిల్, నీతి ఆయోగ్ తరహాలో "ఏఐ కౌన్సిల్"ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రిని కోరారు. అలాగే జాతీయ భద్రత, జాతీయ ప్రయోజనాలకు విఘాతం కలగకుండా ఉండేందుకు చట్టపరమైన రక్షణ చర్యలు రూపొందించే ప్రత్యేక "ఏఐ మంత్రిత్వ శాఖ"ను ఏర్పాటు చేయాలని సూచించారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఇండియాఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో ముఖ్యమంత్రి కీలకోపన్యాసం చేశారు. భారత ప్రభుత్వం సహకారంతో దేశానికి ఒక "ఏఐ స్టార్టప్ విలేజ్"ను ఏర్పాటు చేయడానికి తెలంగాణ సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐలో శరవేగంగా వస్తున్న మార్పుల నేపథ్యంలో కేంద్రం, రాష్ట్రాలు కలిసి నిరంతరం అభివృద్ధిని పర్యవేక్షించే "జాతీయ ఏఐ వార్‌రూమ్" ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. కేంద్రం అనుమతిస్తే అందుకు హైదరాబాద్ కేంద్రంగా వార్‌రూమ్ ఏర్పాటు చేస్తామన్నారు.

తెలంగాణతో భాగస్వామ్యం కండి

ఏఐ పురోగతిలో తెలంగాణతో భాగస్వామ్యం కావాలని సదస్సు ద్వారా ప్రపంచ నాయకులు,

...:: మిగతా 2లో

ఈసీకి సాయం అందించేందుకు

జ్యుడిషియల్ అధికారులను నియమించండి

కోల్‌కతా హైకోర్టుకు సుప్రీంకోర్టు సూచన





- సుప్రీం కోర్టు అసాధారణ నిర్ణయం
- ఈసీ, బెంగాల్ ప్రభుత్వం పరస్పర ఆరోపణలు దురదృష్టకరం
- సుప్రీం కోర్టు ఆదేశం ప్రజల విజయం: టీఎంసీ

ప్రతిపక్షం నేషనల్‌బ్యూరో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: బెంగాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)పై సుప్రీంకోర్టు అసాధారణ నిర్ణయం తీసుకుంది. ఎన్నికల కమిషన్‌కు సహాయం చేయడానికి జిల్లా ప్రస్తుత, మాజీ న్యాయమూర్తులను నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. ఈ వ్యవహారంపై ఈసీ, బెంగాల్ ప్రభుత్వం పరస్పరం ఆరోపణలు చేసుకోవటం దురదృష్టకరమని పేర్కొంది. బెంగాల్ ప్రభుత్వం తగిన సంఖ్యలో గ్రేడ్‌ఎ అధికారులను నియమించకపోవటాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్య బాగ్చి సారథ్యంలోని ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. అదేవిధంగా, ఈనెల 28వ తేదీ నాటికి ఓటరు జాబితా ముసాయిదాను ప్రచురించేందుకు అనుమతి ఇచ్చింది. అనుబంధ ఓటరు జాబితా తర్వాత ప్రకటించాలని సూచించింది. ఎస్ఐఆర్‌లో పాల్గొనే జ్యుడీషియల్ అధికారులకు రవాణా సదుపాయంతోపాటు భద్రత కల్పించాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు ఆదేశాలు జారీ చేసింది.

ఆరోపణలు నిజమని కోర్టు తీర్పు నిరూపించింది: టీఎంసీ

మరోవైపు, ఎస్ఐఆర్ ప్రక్రియలో న్యాయ అధికారులను నియమించాలన్న సుప్రీంకోర్టు నిర్ణయాన్ని తృణమూల్ కాంగ్రెస్ ప్రశంసించింది. ఈ నిర్ణయం ప్రజలకు భారీ విజయంగా అభివర్ణించింది. ఓటరు జాబితా సవరణలో అవకతవకలు జరుగుతున్నాయన్న తమ ఆరోపణలు నిజమని కోర్టు తీర్పు నిరూపించిందని టీఎంసీ పేర్కొంది. 'బెంగాల్ ప్రజలకు ఇది భారీ విజయం. ఎన్నికల సంఘం అహంకారానికి ఇది గట్టి దెబ్బ' అని

...:: మిగతా 2లో



అణు ఒప్పందం చేసుకుని తీరాలి

అమెరికా- ఇరాన్ మధ్య ఉన్న వివాదం ఎటూ తేలడం లేదు. తమతో అణు ఒప్పందం చేసుకుని తీరాల్సిందే అని ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడి తెస్తున్నాడు. అయితే, ఈ అంశంపై ఇరాన్ కొన్ని షరతులు విధించింది.

11



బంగ్లాదేశ్ కు వీసా సేవల పునరుద్ధరణ

బంగ్లాదేశ్ నూతన ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తారిఖ్ రహమాన్ ఇండియాకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నాడు. బంగ్లాదేశ్‌కు వెళ్లేందుకు భారతీయులకు జారీ చేసే వీసా సేవల్ని పునరుద్ధరించాడు.


11



కొత్త ఆవిష్కరణలతో ఫలితాలు

వేగవంతమైన పురోగతి, కొత్త ఆవిష్కరణల యుగంమిదని, అయితే వీటితో అత్యుత్తమ ఫలితాలే వస్తాయని కచ్చితంగా చెప్పలేమని గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అభిప్రాయపడ్డారు.

11



హైవే టోల్స్‌లో ఇక పూర్తిగా డిజిటల్ వసూళ్లు

సంపూర్ణ డిజిటల్ టోలింగ్ పర్యావరణ వ్యవస్థను సృష్టించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారి టోల్ ప్లాజాల్లో ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి నగదు చెల్లింపులను నిలిపివేయాలని కేంద్ర ప్రభు త్వం యోచిస్తున్నది.

11



ఎక్సైజ్ అధికారులకు ఆయుధాలు

- డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం
- కానిస్టేబుల్ సౌమ్య బలిదానం వృథా పోనివ్వం
- డ్రగ్స్ కట్టడికి పని చేస్తున్న అధికారులకు అభినందనలు
- ఎక్సైజ్ అధికారుల డైరీ ఆవిష్కరణలో మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రతిపక్షం స్టేట్‌బ్యూరో

హైదరాబాద్, ఫిబ్రవరి 20: తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను శుక్రవారం రవీంద్రభారతిలో మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు కోరల్లో చిక్కి ఎంతోమంది

...:: మిగతా 2లో

బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం వెళ్లాలి

ఫూలే విగ్రహం అసెంబ్లీలోనూ ఏర్పాటు చేయాలి



- ప్రధాని మోడీపై సీఎం ఒత్తిడి పెంచాలి
- బీసీలకు రూ.20 వేల కోట్లు కేటాయించాలి
- ట్యాంక్ బండ్ పై జయశంకర్ సార్ విగ్రహం పెట్టాలి
- ప్రతిపక్షాలుగా బీఆర్ఎస్, బీజేపీ విఫలం
- రాష్ట్రంలో మేమే నిజమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నాం
- 42% బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి
- జాగృతి పోరాటాల ఫలితమే ఫూలే విగ్రహం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, ఫిబ్రవరి 20: బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం ప్రధాని నరేంద్ర మోడీపై సీఎం రేవంత్ రెడ్డి ఒత్తిడి పెంచాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్

...:: మిగతా 2లో



ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

ఆయిల్ ఫాం ప్లాంటేషన్ పై రైతులకు అవగాహన కల్పించాలని, ఆయిల్ ఫాం సాగుకు రైతులు ముందుకు రావాలని, రైతులు ఈ పంటల సాగు తో లాభాలు పొంది ఆనందంగా జీవించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పాల్వంచ మండల కేంద్రంలో వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం ఆయిల్ ఫాం మాస్ ప్లాంటేషన్ లో భాగంగా వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ తో కలసి మంత్రి మొక్కలు నాటారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు.

...:: 8లో



దేవాదుల ప్రాజెక్టను పట్టించుకోరా?

- కనీసం రూ.2 వేల కోట్లు ఖర్చుపెట్టలేరా?
- మా హయాంలో రూ.7,300 కోట్లు ఖర్చు పెట్టాం
- 80 శాతం పనులు పూర్తి చేశాం
- మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం

ప్రతిపక్షం ప్రతినిధి, హనుమకొండ

ఫిబ్రవరి 20 : బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అన్నివిధాలా అండగా నిలిస్తే కాంగ్రెస్ సర్కార్ మాత్రం ఏమీ పట్టనట్టుగా ఉంటోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తమ హయాంలో దేవాదుల ప్రాజెక్టు మీద రూ.7,300 కోట్లు ఖర్చు పెట్టి 80 శాతం పనులు పూర్తి చేశామని పేర్కొన్న ఆయన రేవంత్ ప్రభుత్వం కనీసం రూ.2 వేల కోట్లు కూడా ఖర్చు

...:: మిగతా 2లో



పెద్దపల్లి ఎంపీ వాహనంపై రాళ్లు విసిరిన ఘటనలో

నిందితుల కోసం పోలీసుల గాలింపు

ముందస్తు బెయిల్ కోసం యత్నిస్తున్న బీఆర్ఎస్ నేతలు

ప్రతిపక్షం ప్రతినిధి, మంచిర్యాల

ఫిబ్రవరి 20: మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటి పాలకవర్గం ఎన్నిక సందర్భంగా బీఆర్ఎస్ , కాంగ్రెస్ వర్గాల మధ్య గొడవలు జరిగాయి. పరస్పరం ఇరువర్గాలపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. దీంతో మంత్రి వివేక్ వెంకటస్వామి ఆయన తనయుడు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీక్రిష్ణ ప్రయాణిస్తున్న వాహనంపై రాళ్లు విసిరిన ఘటనలో కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు పోలీసులు కూడ గాయపడ్డారు. దీంతో మాజీ ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్కసుమన్‌తో పాటు మరో 20 మందిపై కేసులు నమోదు అయ్యాయి. బాల్కసుమన్‌తో పాటు మరో పలువురిని అరెస్టు చేసి ఆదిలాబాద్ జైలుకు తరలించారు. అంతే గాకుండా ఈ కేసులో ఉన్నటువంటి మందమర్రికి చెందిన బీఆర్ఎస్ నేతలు ఓ ముగ్గురు ఆంటిస్పేటరి బెయిల్ కోసం

...:: మిగతా 2లో